# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 168 | సోమవారం 16-06-2025 | పేజీలు : 12 | వెల-3




# తల్లికి వందనంతో

## జగన్ కడుపుమంట పెరిగింది

### 2 ఈనో ప్యాకెట్లు పంపుతా వాడండి: లోకేశ్

### నీట్ విజేతలకు శుభాకాంక్షలు

### చంద్రబాబుకు ఫాదర్స్‌డే శుభాకాంక్షలు



# కొల్లేరు సమస్యలు కోకొల్లలు

దీర్ఘలిక సమస్యకు అంతమెప్పుడు?

పక్షులు, పర్యావరణంతో పాటు స్థానికుల జీవనోపాధికి ప్రాధాన్యం ఇవ్వాలి

కాంటూరు కుదింపు కష్టాలు తొలగించాలి

జిరాయితీ, సొసైటీ భూములే కాదు జీవనాధారం ముఖ్యం

కేంద్ర సాధికార కమిటీ రాక

మరోవైపు సుప్రీంకోర్టు దిశా నిర్దేశం

దశాబ్దాల తరబడి కొల్లేరు పేరెత్తితే సమస్యలు కొకొల్లలు. ఎవరిని కదిపినా కన్నీటి గా?థలే. చాన్నాళ్లు కొల్లేరును ఆక్రమించి దోచుకున్న పెద్దలు లేకపోలేదు. ప్రశ్నించి, నిలదీసిన పేదలను వెలివేసిన ఘటనలెన్నో. కొల్లేరు మంచి నీటి సరస్సుగా తిరిగి పునరుద్ధరణ జరగాలని సంవత్సరాల క్రితం సుప్రీం సాధాకార కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిం చింది. ఆనాడు కొల్లేరు పరిధిలో ఉన్న దాదాపు 56వేల ఎకరాలకు పైగా ఆక్రమణలను ధ్వంసం చేశారు. ఎక్కడా చేపల చెరువు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కొల్లేరు ఆపరేషన్ పేరిట దాదాపుగా 120 రోజుల వ్యవధిలో పని పూర్తి చేశారు. ఒక సమస్య తీరినా జీవనాధార సమస్య ఇంకా వెన్నాడుతూనే ఉంది. ప్రత్యేకించి ఎన్నికలు జరిగిన ప్రతీసారీ ఈ సమస్య పరిష్కరించేది తామేనంటూ ఏదో పార్టీ కొల్లేరు వాసుల్ని నమ్మబలుకుతూ ఓట్లను కూడగట్టు కుంది. ఈ లోపే స్థానికంగా సమస్యలు ముదిరి, వివాదాలు తలెత్తి ఆఖరికి 'వెలి' వేసేందుకు పెద్దలు వెనుకాడలేదు. ఇక్కడ సామాజికపరమైన సమస్యే కాకుండా, రాజకీయ సమస్య కూడా తోడైంది. ఇలాంటి తరుణంలోనే పర్యావరణ పరిరక్షణ కోరుతూ కొందరు ఏదొక రూపంలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తూ వస్తున్నారు. గతంలో కొల్లేరు ప్రక్షాళనకు కొన్ని స్వఛరేద సంస్థలు,




### రైతు భరోసాపై చిగురిస్తున్న ఆశలు

### సాగు భూమి అంతటికీ పెట్టుబడిసాయం

### స్థానిక సంస్థల ఎన్నికల వేళ ప్రభుత్వం నిర?యం

### 20న పీఎం కిసాన్ యోజన సైతం

వానాకాలం సీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతులకు తీపి కబురు చెప్పే అవకాశాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూ ల్ రానుండటం, పల్లెలతో ముడిపడి ఉన్న ఎన్నికలు కావడంతో రైతుభరోసాను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర?యించినట్లు తెలిసింది. ఈనెల 16న మధ్యాహ్నం క్యాబినెట్ మీటింగ్‌తో పాటు వీడియో కానారేన్స్ ద్వారా రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సీఎం నిర?యం ప్రకటిస్తారని రైతులంతా ఎదురుచూస్తున్నారు.స్థానిక సంస్థల్లో భాగమైన జిల్లాపరిషత్, మండలపరిషత్ పాలకవర్గాల ఎన్నికల అనంతరం గ్రామ పం చాయతీలకు సర్పంచ్, పట్టణాలకు మునిసిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. ఈ నేపథ్యంలో రైతుభరోసా సాయం మంజూరుపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. గత యాసంగిలో కేవలం నాలుగు ఎకరాల వరకే ప్రభుత్వం రైతుభరో సా నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసింది. దీంతో మిగతా రైతులంతా నిరుత్సాహం చెందారు. అయితే ఈసారి రైతుభరోసా కోసం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకొని ఎకరాలతో నిమిత్తం లేకుండా అందరి రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు చర్చ సాగుతోంది.

**ఉమ్మడి జిల్లాలో 11.56లక్షలకు పైగా పట్టాదారులు**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 21.50లక్షల ఎకరాలకు పైగా సాగు భూమి ఉండగా పట్టాదారులు 11,56,800 మంది వరకు ఉన్నారు. అందులో నల్లగొం డ జిల్లాలో 5,65,788 మంది పట్టాదారులు, యాదాద్రి జిల్లాలో 2,84,250 మంది, సూర్యాపేట జిల్లాలో 3,06,760 మంది పట్టాదారులు ఉన్నారు. వీరందరి బ్యాంకు ఖాతాల్లో రైతుభరోసా నగదు జమ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. సాగుచేసే భూమి అంతటికీ పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం నిర?యం

# అమెరికాలో అదరగొట్టిన తెలుగమ్మాయి




### ఫోస్టర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో టాపర్‌గా శ్రీకావ్య

### 'మాస్టర్ ఆఫ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్'లో డిగ్రీ

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణానికి చెందిన చావలి శ్రీకావ్య అమెరికాలో అదరగొట్టారు. వాషింగ్టన్ విశ్వవిద్యాలయానికి చెందిన సియాటిల్‌లోని ఫోస్టర్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి అత్యంత పర్సెంటైల్ గల 20 మంది విద్యార్థుల్లో టాపర్‌గా నిలిచి 'మాస్టర్ ఆఫ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్' డిగ్రీని అందుకున్నారు. స్థానికంగా శనివారం జరిగిన స్నాతకోత్సవంలో డీన్ ఫ్రాంక్‌హాజ్ ఆమెకు 'మాస్టర్ ఆఫ్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్' డిగ్రీని ప్రదానం చేశారు. అమలాపురానికి చెందిన కోనసీమ సైన్స్ పరిషత్ వ్యవస్థాపకుడు, అధ్యాపకుడు సీవీ సర్వేశ్వరశర్మ దంపతుల కుమారుడు చావలి ఎన్ఎస్ సూర్య కుమార్తె కావ్య. ఆమె ఈ ఘనత సాధించడంతో వారి ఇంట ఆనందానికి అవధుల్లేవు. 1993లో సూర్య-రమాదేవి దంపతులకు జన్మించిన కావ్య ఇప్పటికే నాలుగు పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీలు సాధించారు. హైదరాబాద్ జేఎన్‌టీయూ నుంచి ఎంటెక్, స్వీడన్‌లోని బ్లెకింజ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి టెలీకమ్యూనికేషన్ టెక్నాలజీలో ఎమ్మెస్,

# అన్నదాతలకు తీపి కబురు!

తీసుకోనున్నట్టు తెలుస్తోంది. గతంలో ప్రభుత్వం ఏ మేరకు రైతుభరోసా ఇస్తుందనే దానిపై ఓ నిర?యానికి రాకపోవడంతో ప్రతీ సీజన్‌లో రైతులు ఆందోళనకు గురయ్యారు. గత ప్రభుత్వం రైతుల పాస్‌బుక్‌లో ఎంత భూమి ఉంటే అంత రైతుబంధు నగదును జమచేసింది. దీంతో గుట్టలు, వెంచర్ భూములకు సైతం పెట్టుబడి సాయం అందిందని నాడు కాంగ్రెస్ నాయకులు ఆందోళనలు నిర్వహించారు. గతం ప్రభుత్వ హయాంలో ప్రజాధనం వృథా అయిందని భావించిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలో డివిజన్ల వారీగా రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ చేసింది. దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర?యం తీసుకోకపోవడంతో ఇప్పటికీ ఎన్ని ఎకరాలకు పెట్టుబడి సాయాన్ని చెల్లిస్తారనేదానిపై స్పష్టత లేదు. గత రెండు రోజులుగా మాత్రం సాగు చేసే భూమి మొత్తానికి ఈ వారం రోజుల్లోపై రైతుభరోసా చెల్లిస్తామని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర?యం తీసుకుందనే వార్తలు రావడంతో రైతుల్లో ఆశలు పెరిగాయి.

**పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ఈ వారంలోనే...**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కిసాన్ సమ్మాన్ యోజనకు సంబంధించిన పెట్టుబడి సాయం నగదు ఈ వారంలోనే రైతుల కు అందనుంది. ఈ నెల 20వ తేదీన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే పీఎం కిసాన్ సమ్మాన్ యోజన సాయం రైతుల ఖాతాలో జమకానున్నాయి. ప్రతీ రైతు ఖాతాలో రూ. 2వేలు జమ చేయనున్నారు. ఇన్‌కంట్యాక్స్(ఐటీ) చెల్లిస్తున్న రైతులకు మినహా, ఇతర సన్న, చిన్నకారు రైతులకు ఈ సాయం అందనుంది. కేంద్రప్రభుత్వం అమలు చేసే కిసాన్ సమ్మాన్ యోజనతో పాటు ఇతర పథకాలు దక్కాలంటే రైతులు ప్రత్యేకంగా ఆధార్‌కార్డు మాదిరిగా భూదార్ కార్డు కోసం వ్యవసాయశాఖను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 5లక్షల మంది వరకు రైతులు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్నారు. ఈ వారంలోనే పీఎం కిసాన్ యో జన రానుండటంతో మిగతా 50శాతం పైగా రైతులు పెద్ద సంఖ్యలో భూదార్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

**పెట్టుబడి లేక రైతుల ఇక్కట్లు** ప్రతీ సీజన్‌లో చేతుల్లో పెట్టుబడి నగదు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఎకరాకు రూ. 5వేల చొప్పున ఏటా రూ. 10వేలు పెట్టుబడి సాయంగా రైతుల బ్యాంక్ ఖాతాలో నగదు జమ అయ్యేవి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఎకరాకు రూ. 7,500 చెల్లిస్తామని హామీ ఇచ్చినా, అధికారంలోకి వచ్చాక నిధుల కొరత పేరుతో ఎకరాకు రూ. 6వేల చొప్పున మొత్తం రూ. 12వేలు చెల్లిస్తామని ప్రకటించింది. గత ఏడాది పార్లమెంట్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం గత మాదిరిగానే ఎంత భూమి ఉన్న అంతా మేరకు రైతుల బ్యాంక్ ఖాతాల్లో రైతుభరోసా నగదు జమచేసింది. ఆ తరువాత మాత్రం రైతుభరోసా విషయంలో ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోయింది. ఈ ఏడాది జనవరి 26న మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 72 మండలాల్లోని 72 గ్రామాల్లో రైతుభరోసాను నూటికి నూరుశాతం అమలు చేశారు. ఆ తరువాత ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా కేవలం నాలుగు ఎకరాల వరకే ప్రభుత్వం రైతుభరోసాను విడుదల చేసింది. పెట్టుబడి సాయం అందకపోవడంతో గత యా సంగిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో పూర్తిస్థాయిలో రైతుభరోసా అమలు చేసేందుకు ప్ర భుత్వం సన్నాహాలు చేస్తుండంతో రైతులు ఉత్సాహంగా ఉన్నారు.

**సాయం కోసం ఎదురుచూపు** పాలకవీడు: పాలకవీడు మండలంలో 18వేల ఎకరాల మాగాణి, 3వేల ఎకరాల మెట్ట భూములు ఉన్నాయి. యాసంగిలో సన్నధాన్యానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది. అయితే ప్రస్తుతం వానాకాలం సాగు పనుల్లో ఉన్న రైతులకు దీంతో కొంత ఊరట కలిగింది. అయితే ప్రభుత్వం రైతుభరోసా అందజేస్తే పెట్టుబడికి ఇబ్బందులు ఉండవని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. దీనికితోడు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రైతులు కోరుతున్నారు.

**అప్పు తెచ్చి వ్యవసాయం చేస్తే వడ్డీలకే సరి : కమాలాకర్, రైతు, పాలకవీడు** ఎరువులు, విత్తనాలు, ట్రాక్టర్ల కిరాయిలు, కూలీల ఖర్చులు బాగా పెరిగిపోయాయి. దీంతో సాగు పనులకు ప్రైవేట్ వ్యక్తు ల వద్ద అప్పులు తెస్తున్నా. వ్యవసాయం చేస్తే వచ్చే మొత్తం వడ్డీలకే సరిపోతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వానాకాలం సీజన్ ఆరంభానికి ముందే బ్యాంకులద్వారా రుణాలు, రైతుభరోసా సహాయం అందించాలి.

## తల్లికి వందనంతో జగన్ కడుపుమంట పెరిగింది

తల్లికి వందనం పథకంతో లబ్ధి పొందిన తల్లుల కళ్లలో ఆనందం చూసి, జగన్ రెడ్డి కడుపు మంట మూడింతలు పెరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఎద్దేవా చేశారు. జగన్ పత్రికలో ఈ పథకంపై తప్పుడు కథనాలు రాస్తూ విక ృతానందం పొందుతున్నారని విమర్శించారు. ఈ మేరకు ఆదివారం ఎక్స్‌లో ఒక పోస్టు చేశారు. 'ఆరుగురు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న తల్లులు, అనాథ శరణాలయాల్లో ఉంటున్న పిల్లలకు ఇంకా డబ్బులు జమ కాలేదు. గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది క్షేత్ర పరిశీలన తర్వాత మాత్రమే వారికి నిధులు విడుదలవుతాయి. దొంగ లెక్కలు, డబ్బులు కొట్టేయడం మీ బ్రాండ్ జగన్. మీ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలే అందరూ చేస్తారనుకుంటే ఎలా? మాది ప్రజాప్రభుత్వం. తప్పు చేయం.. చేయనివ్వం. జగన్ మీకు కడుపు మంటగా ఉన్నట్టుంది. రెండు ఈనో ప్యాకెట్లు పంపిస్తాను. వాడండి.. కాస్త తగ్గుద్ది' అని పేర్కొన్నారు. కాగా, నీట్ విజేతలకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. 'టాప్-100లో నిలిచిన రాష్ట్రానికి చెందిన ఆరుగురు విద్యార్థులు.. డి.కార్తీక్ రామ్ కిరీటి, కె.మోహిత శ్రీరామ్, డి.సూర్యకిరణ్, పి.అవినాశ్, వై.సమీర్ కుమార్, టి.శివమణిదీపలకు హ ృదయపూర్వక శు భాకాంక్షలు' అని పేర్కొన్నారు. ఫాదర్స్‌డే సందర్భంగా చంద్రబాబుకు లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. 'నా ప్రేరణ.. నా గురువు.. నా మార్గదర్శి.. నా బాస్.. హ్యాపీ ఫాదర్స్ డే నాన్న' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

## కొల్లేరు సమస్యలు కోకొల్లలు

పర్యావరణప్రియులు డిమాండ్ మేరకే కొల్లేరు ఆపరేషన్‌కు దారితీసింది.

**సాధికార కమిటీపైనే అందరి చూపు** కొల్లేరు పరిస్థితిని అధ్యయనం చేయడానికి మరోమారు కేంద్ర సాధికార కమిటీ రెండురోజుల పాటు కొల్లేరు ప్రాం తంలో పర్యటించనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అనంతరం ఈ బ ృందం మంగళ, బుధవారాల్లో కొల్లేరులో క్షేత్రస్థాయిలో పర్యటించబోతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొల్లేరు ప్రాంతంలో ప్రజలెదుర్కొంటున్న కష్టాలపై ఎమ్మెల్యే లు చింతమనేని ప్రభాకర్, కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, డిప్యూటీ స్పీకర్ రఘురామక ృష?రాజు కూడా ఈ నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి వద్ద జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పుడు సాధికార కమిటీ నేరుగా కొల్లేరులో పర్యటిస్తున్న నేపథ్యంలో స్థానికులంతా తాము ఎదుర్కొంటున్న కష్టాలు, జీవనోపాధిలో ఎదుర వుతున్న ఆటంకాలు, కాంటూరు కుదింపు వ్యవహారం పూ ర్తిగా కమిటీ ద ృష్టికి తీసుకెళ్లేందుకు సమాయత్తం అయ్యారు. జిరాయితీ భూములు ఇప్పటికే దాదాపుగా 22 వేల ఎకరాలకు పైగా ఉన్నట్లు పేర్కొంటూనే కొల్లేరు ప్రాంతంలో పాఠశాలలు, నివాసిత ప్రాంతాలు, తాగునీటి చెరువులు, ఇతరత్రా వాటిని మినహాయించాలన్న డిమాండ్‌ను లేవనె త్తబోతున్నారు. ఇప్పటికే కొంతమంది విద్యావంతులు సాధికార కమిటీకి అర్థమయ్యేలా వినతులు సిద్ధం చేశారు. ఈసారి కమిటీ సమర్పించే నివేదిక అత్యంత కీలకం కావడంతో ఒకింత జాగ్రత్తగా మెలగాలని కూడా కొల్లేరు వాసులు ఒక నిర?యానికి వచ్చేశారు. సాధికార కమిటీ పర్యటన పూర్తి వివరాలు జిల్లా యంత్రాంగం వెల్లడించాల్సి ఉంది.

## అమెరికాలో అదరగొట్టిన తెలుగమ్మాయి

కేరళలోని కోజికోడ్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ మేనేజ్‌మెంట్ నుంచి ఎంబీఏ చేశారు. క్రీడల్లో కూడా ఆమె ప్రతిభ కనబర్చారు. ఎయిర్ రైఫిల్ షూటర్‌గా ఆమె గతంలో జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారు. అమెజాన్‌లో పనిచేస్తున్న చంద్రశేఖర్ అనే వ్యక్తిని కావ్య వివాహం చేసుకుని ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు. ఆమె తండ్రి సూర్య కూడా ఉద్యోగరీత్యా అక్కడే స్థిరపడ్డారు. కావ్య ఫోస్టర్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో సీటు సంపాదించడమే కాకుండా టాపర్‌గా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తాత, సైన్స్ పరిషత్ అధ్యక్షుడు సీవీ సర్వేశ్వరశర్మ అన్నారు.

## అమెరికా అండతోనే ఇజ్రాయెల్ దాడులు...
## మా వద్ద ఆధారాలు ఉన్నాయి: ఇరాన్

ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య ఉద్రిక్తతలు రోజురోజుకు తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఇరాన్ సంచలన ఆరోపణలతో ముందుకొచ్చింది. ఇజ్రాయెల్ తమ దేశంపై జరుపుతున్న దాడుల వెనుక అమెరికా హస్తం ఉందని, అగ్రరాజ్యం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనిదే టెల్ అవీవ్ ఇంతటి దుస్సాహసానికి ఒడిగట్టేది కాదని ఇరాన్ విదేశాంగ శాఖ ఉన్నతాధికారి అబ్బాస్ అరాక్చీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ దాడులకు అమెరికా మద్దతు ఇస్తోందనడానికి తమ వద్ద బలమైన ఆధారాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తన నిజాయతీని నిరూపించుకోవాలంటే, ఇజ్రాయెల్ దాడులను తక్షణమే బహిరంగంగా ఖండించాలని అరాక్చీ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఈ దాడులలో అమెరికా ప్రమేయం ఉందని ప్రపంచం భావించాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోవైపు, ఇజ్రాయెల్ చర్యల విషయంలో ఐక్యరాజ్యసమితి (ఐరాస) అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిపై ఆయన తీవ్ర అసంత ృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చట్టాలను యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ, ఇరాన్‌పై దాడులకు తెగబడుతున్న ఇజ్రాయెల్‌ను వదిలేసి, పాశ్చాత్య దేశాలు ఇరాన్‌ను తప్పుబట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇది పక్షపాత వైఖరికి నిదర్శనమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ తమ అణు స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయాలని చూస్తోందని, దీనిని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని ఇరాన్ హెచ్చరిస్తోంది. ఇజ్రాయెల్ గనుక తమపై సైనిక చర్యలను నిలిపివేస్తే, తాము కూడా దాడులను ఆపేస్తామని ఇరాన్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో అరాక్చీ చేసిన తాజా వ్యాఖ్యలు అంతర్జాతీయంగా కలకలం రేపుతున్నాయి.

**ఇజ్రాయెల్‌ది వ్యూహాత్మక తప్పిదం** ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ క్షేత్రంగా పేరుగాంచిన 'ది సౌత్ పార్స్ క్షేత్రం'పై ఇజ్రాయెల్ దాడి చేయడాన్ని అబ్బాస్ అరాక్చీ తీవ్రంగా ఖండించారు. ఈ గ్యాస్ క్షేత్రాన్ని ఖతార్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్నామని, ఇజ్రాయెల్ దుందుడుకు చర్యకు ఇది ఒక నిదర్శనమని ఆయన అన్నారు. యుద్ధాన్ని మరింత విస్తరింపజేయాలనే కాంక్షతోనే ఇజ్రాయెల్ ఇలాంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. "వివాదాన్ని పర్షియన్ గల్ఫ్‌వరకు లాగడం ఇజ్రాయెల్ చేసిన వ్యూహాత్మక తప్పిదం.

# అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.

**నామమాత్రంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక.**

**నిజమైన లబ్ధిదారుల ఎంపికలో అధికార యంత్రాంగం విఫలం.**

**ఇల్లు లేని వారిని కాదని ఇల్లు ఉన్నవారికి, అనార్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించారు.**

**వెంటనే అర్హులైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి.**

**ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ జడ్పీ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**ములుగు జిల్లా బ్యూరో(పల్లె వెలుగు జూన్ 15 :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం ప్రజలకు మాయమాటలు చెప్పి అనేక రోజులుగా ఆశ పుట్టించి ఇల్లు లేని పేదలందరికీ ఏలాంటి పక్షపాతం లేకుండా ఇల్లు లేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు కట్టిస్తామని మాయమాటలు చెప్పి ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దాదాపుగా అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినా పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వక పోగా ఇప్పుడు నిజమైన అర్హులకు కాదని కాంగ్రెస్ పార్టీకి అయినవారికి, ఇల్లు ఉన్నవారికి ఇచ్చి నిజమైన ఇల్లు లేని అర్హులైన వారికి ఇల్లు కేటాయించలేదని అన్నారు. ఈరోజు తాడ్వాయి మండలంలోని నార్లాపూర్ మేడారం గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల రాని లబ్ధిదారులతో కలిసి బా రా స పార్టీ మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని వారికి ప్రభుత్వం వెంటనే ఇల్లు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి,గోవింద్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మరియు జిల్లా మంత్రివర్యులు సీతక్క , ఎంపీ బలరాం నాయక్ గార్లు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు జిల్లాలో నిజమైన అర్హులందరికీ ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా ఇల్లులేని పేదవారందరికీ పక్కా ఇల్లు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు మంజూరు విషయంలో అనేక రకాలుగా షరతులు పెడుతూ కనీసం ఇల్లు లేని నిరుపేదలకు కూడా ఇల్లు మంజూరు చేయకుండా అన్ని రకాల ఉన్నవారికి అయినవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని మండిపడ్డారు అంతేకాకుండా జిల్లాలో అనేక చోట్ల కూడా ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ సజావుగా జరగకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసన్నల్లో జిల్లా అధికార యంత్రాంగం పాత్ర లేకుండా



ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరిగిందని ఈ సందర్భంగా అని అన్నారు. కావున జిల్లా మంత్రివర్యులు సీతక్క గారు,జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్ వెంటనే కలగజేసుకుని తాడ్వాయి మండలంలో జరిగినటువంటి ఇందిరమ్మ ఎంపిక ప్రక్రియను మరోసారి పునర్ ఆలోచించి నిజమైన అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు లేని వారి పేదింటి సొంతింటి కలను నెరవేర్చే విధంగా క ృషి చేయాలని బాధితుల పక్షాన డిమాండ్ చేస్తూ నిజమైన అర్హులకు న్యాయం జరిగే వరకూ వారి తరఫున ప్రధాన ప్రతిపక్ష పార్టీగా వారికి వెంట ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. నార్లాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు రాని లబ్ధిదారులతో కలిసి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి బడే నాగజ్యోతి ,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తో పాటు మండల అధ్యక్షులు దండగుల మల్లయ్య,మాజీ జడ్పిటిసి సురేందర్ రెడ్డి మేడారం బోర్డ్ మాజీ చైర్మన్ కాక లింగన్న మాజీ ఎంపీటీసీ కుక్కల శ్రీను,అజ్మీర రతన్ సింగ్,మాజీ సర్పంచ్ గొంది శ్రీధర్,శివరాజ్,మొక్క భాస్కర్ పత్తి గోపాల్ రెడ్డి,కొమరయ్య, సమ్మిరెడ్డి,గోపాలపురం సతీష్, సుభాష్ రెడ్డి,జీడి బాబు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫాదర్స్ డే స్పెషల్ వ్యాసం



**విజయవాడ చీఫ్ బ్యూరో జూన్ 15పల్లె వెలుగు**ఫాదర్స్ డే ఎలా పుట్టింది..? ఎందుకు జరుపుకోవాలి..? చరిత్ర ఏం చెబుతోంది..బిలి నాన్న శ్రమజీవి.. కుటుంబ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేస్తూ అలుపెరుగని పోరాటం చేస్తాడు. కుటుంబ బాధ్యతలు మోస్తూ.. తన జీవితంలోని సంతోషాలను కోల్పోతాడు. తన ఇష్టాలు మర్చిపోయి.. తన వారి కోసం ఆలోచిస్తూ బతికేస్తాడు. తన పొట్టకట్టుకుని పిల్లల కడుపు నింపేందుకు అహోర్నిశలు కష్టపడుతుంటాడు. అయినా ఎందుకో నాన్నకి ఈ సమాజంలో అంత గుర్తింపు లేదనిపిస్తుంది. తల్లి నవమోసాలు మోసి బిడ్డకు జన్మనిస్తే.. ఆ బిడ్డను జీవితాంతం తండ్రి చూసుకుంటాడు. అయినా సమాజంలో తల్లికి దక్కిన ప్రేమ.. ఎందుకో తండ్రికి లేదనిపిస్తుంటుంది. అమ్మ జన్మనిస్తే.. నాన్న జీవితాన్ని ఇస్తాడు. అమ్మ కంటికి రెప్పలా చూసుకుంటే .. నాన్న కష్టాలు రాకుండా కావలి కాస్తాడు. అమ్మ కష్టం అందరికీ కనిపిస్తే.. నాన్న కష్టాన్ని గుండెల్లో దాచేసుకుంటాడు. అలుపెరగని సైనికుడై జీవన పోరాటం చేస్తాడు. తన అలసటని కూడా కనపడనీయకుండా బతుకుబండిని నడిపిస్తాడు. కుటుంబ కోసం తన జీవితాన్ని ధారబోసే తండ్రి ప్రేమ, త్యాగానికి గుర్తుగా ప్రతి యేటా ఫాదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా సెలబ్రేట్ చేసుకుంటారు. ఈ ఏడాది (2025) ఫాదర్స్ డే జూన్ 15వ తేదీన వచ్చింది. అసలు ఫాదర్స్ డే ఎక్కడ..? ఎప్పుడు..? ఎలా మొదలైంది.. దాని చరిత్ర ఏంటి అనే విషయాలు తెలుసుకుందాం.

**జూన్ 15న ఫాదర్స్ డే** మనకు జీవితాన్ని ఇచ్చిన అమ్మా,నాన్నల్ని ప్రతిరోజు ప్రేమిస్తాం.. గౌరవిస్తాం. వారికి సంబంధించిన ప్రతి విషయాన్ని గుర్తు పెట్టుకుంటాం. ఒకప్పుడు మనకు తెలియని ఫాదర్స్ డే, మదర్స్ డే లు మన సంస్క ృతిలో భాగమైపోయాయి. ఇండియాలో కూడా ఈ సెలబ్రేషన్స్‌కి ఇంపార్టెన్స్ బాగా పెరిగిందనే చెప్పాలి. ఫాదర్స్ డే ఏటా జూన్ నెలలో వచ్చే మూడవ ఆదివారం జరుపుకుంటారు. ఈ సంవత్సరం జూన్ 15న ఫాదర్స్ డే. మన ఎదుగుదలకు కారణమైన తండ్రికి శుభాకాంక్షలు చెప్పడం.. బహుమతులు ఇవ్వడం.. వారి ఆశీస్సులు అందుకోవడం చేస్తారు.

**ఫాదర్స్ డే చరిత్ర..** ఫాదర్స్ డే జరుపుకోవడం వెనుక చరిత్ర ఉంది. మొదటగా యునైటెడ్ స్టేట్స్‌లో ఫాదర్స్ డే జరుపుకున్నారు. 1909లో సొనోరా అనే మహిళ సెంట్రల్ మెథడిస్ట్ చర్చిలో జరిగిన మదర్స్ డే సెలబ్రేషన్స్‌కి వెళ్తున్నప్పుడు పాదర్స్ డే జరపాలని ఆలోచన వచ్చిందట. సొనోరా తల్లి 16 సంవత్సరాల వయసులో చనిపోయిందట. ఆమె తండ్రి విలియం జాక్సన్ స్మార్ట్ ప్రసిద్ధ కవి, రచయిత మరియు శిల్పి. తనతో కలిపి ఐదుగురు తోబుట్టువులను పెంచడంలో తన తండ్రి పాత్ర ఎంతో ఉందని సొనోరా గ్రహించారట. తండ్రులు కూడా గుర్తింపు ఇవ్వాలని వారు కూడా ప్రశంసలకు పాత్రులని భావించి స్పోకేన్ మినిస్టీరియల్ అసోసియేషన్‌కు ఫాదర్స్ డే ఆలోచనను ప్రతిపాదించారట సొనోరా. అలా మొదటి ఫాదర్స్ డే 1910 జూన్ 19న వాషింగ్టన్‌లోని స్పోకెన్‌లో జరిపారు. 1972 నుంచి రిచర్డ్ నిక్సన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో, ఫాదర్స్ డే అధికారికంగా యునైటెడ్ స్టేట్స్‌లో జాతీయ సెలవుదినంగా గుర్తించబడింది. యునైటెడ్ స్టేట్స్‌లో ఫాదర్స్ డేని గుర్తింపు పొందిన సెలవుదినంగా నిర్వహించుకోవడం వెనుక ఆమె పాత్ర ఎంతో ఉంది. తండ్రికి కూతురితో అనుబంధం..బిలి తండ్రికి కొడుకుతో కన్నా కూతురుతో ఉండే అనుబంధాన్ని ప్రత్యేకంగా చెప్పాలి. ఏ విషయాన్నైనా తండ్రికి షేర్ చేయడానికి కొడుకు భయపడితే.. కూతురు ధైర్యంగా చెప్పగలుగుతుంది. ఎంతో గారాబంగా అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు మెట్టినింటికి వెళ్లిపోతుంటే తల్లి పైకి వెక్కి వెక్కి ఏడుస్తుంటే తండ్రి లోలోపల కుమిలిపోతాడు. కొడుకు పట్ల అమితమైన ప్రేమ ఉన్నా.. బాధ్యతలు నేర్పడంలో కాస్త కఠినంగా ప్రవర్తిస్తాడు తండ్రి . అయినా బిడ్డలంటే తండ్రికి పంచ ప్రాణాలు. తండ్రి కష్టం గురించిబిలినిజంగానే నాన్న కష్టం గురించి మాట్లాడుకుంటే సమాజంలో పెద్దగా చర్చ జరగదు. .బిలిజీవితానికి ఓ దారి చూపించిన తండ్రిని ఎప్పుడూ గుర్తు పెట్టుకోవాలి. వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. చిన్నప్పుడు మనం అడక్కుండానే మన ఇష్టాలు తెలుసుకుని నెరవేర్చిన తండ్రికి ఏది ఇష్టమో మీరెప్పుడైనా గమనించారా..? వారి చిన్న చిన్న ఆనందాలు గుర్తించారా..? కనీసం ఈరోజైనా మీ తల్లిదండ్రుల దగ్గర కాస్త సమయం గడపండి. వారితో మీరు పంచుకున్న ఎన్నో అనుభవాలను గుర్తు చేసుకోండి. అందమైన బహుమతులు ఇవ్వండి. అన్నింటి కన్నా మీకు మేమున్నామనే భరోసా ఇవ్వండి. కాలం మారిపోయింది.. రెక్కలొచ్చిన బిడ్డలు తల్లితండ్రుల్ని మర్చిపోతున్నారు. తమ దారి చూసుకుని వెళ్లిపోతున్నారు. ఇదివరకులా పేరెంట్స్ కూడా బిడ్డలను కనడమే కానీ వారేదో తమని చూస్తారనే భ్రమలు వదిలి వాస్తవంలో జీవిస్తున్నారు. వారికి భవిష్యత్తు ఇచ్చి తమ అడ్రస్ వ ృద్ధాశ్రమాలే అని ముందుగానే ఫిక్స్ అయిపోతున్నారు. ఎదురుగా ఉన్నా తల్లిదండ్రుల్ని పట్టించుకోని బిడ్డలు కొందరైతే.. విదేశాల్లో స్థిరపడిపోయి పేరెంట్స్‌కి డబ్బులు పంపించి వారి బాధ్యతలు చూసేస్తున్నాం అనుకునే బిడ్డలు ఉన్నారు.చాలామంది ఒంటరైన భార్యాభర్తలు ఉంటారు. లేదా పిల్లలు పంచుకోవడం వల్ల తలో చోట ఉన్నవారు ఉంటారు. వారున్న పరిస్థితి మనకెదురైతే అనే ఆలోచన చేయండి. ఒంటరిగా ఉన్న మీ తండ్రిని జాగ్రత్తగా చూసుకోండి. జీవితం మొత్తం పిల్లల కోసమే కష్టపడి కనీసం చరమాంకంలో కలిసి బతుకుదామనుకున్న తల్లితండ్రుల్ని విడదీయకండి. వారి కంట కన్నీరు రాకుండా చూసుకోండి. తాము పస్తులున్నా మనకు తిండిపెట్టి.. బతుకునిచ్చిన తల్లితండ్రుల్ని బాధ్యతల పేరుతో పంచుకోకండి. ఇలాంటి ప్రత్యేక సందరాల్లో ఇదే వారికి అందరూ ఇవ్వగలిగిన విలువైన బహుమతి. ఇక ఫాదర్స్ డే రోజు నాన్నకి ఇష్టమైన పనిచేయడం.. ఇష్టమైన బహుమతి ఇవ్వడం.. ఇష్టమైన ఫుడ్ తినిపించడం.. చేస్తే సంతోషపడతారు. కొడుకులు, కూతుర్లు ఇలాంటి సందరాల్లో అయినా తల్లితండ్రుల దగ్గరకు వస్తే వారి ఆనందం మాటల్లో చెప్పలేం. సెల్ ఫోన్ మెసేజ్ లలో, వీడియో కాల్స్ లో పంచే ప్రేమలకు.. ప్రత్యక్షంగా వారిని కలిసి కాసేపు గడిపిన సమయానికి చాలా తేడా ఉంటుంది. ఎన్ని ఇంపార్టెంట్ పనులు ఉన్నా ఈరోజున ( జూన్ 15) పోస్ట్ పోన్ చేసుకుని మీ పేరెంట్స్ దగ్గర కాసేపు గడపండి. ఈ ఒక్కరోజే కాదు ప్రతిరోజు మీ జీవితానికి కారకులైన తల్లితండ్రుల్ని ప్రేమిచండి. కంటికి రెప్పలా కాపాడుకోండి అందరికీ ఫాదర్స్ డే శుభాకాంక్షలు



# కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుంది

**94 శాతం సీట్లతో ప్రజలు అధికారం ఇచ్చారు**

**తొలి ఏడాది రెట్టింపు సంక్షేమం, రెట్టింపు పథకాలతో పాలన సాగిస్తున్నాం**

**సీఎం చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలను నెరవేరుస్తున్నారు**

**తల్లికి వందనం పథకం పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు అర్ధరాహితం**

**రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్, ఆ పార్టీ నాయకులు ప్రభుత్వం పై విషం కక్కుతున్నారు**

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలనే దుర్బుదితో ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు...**

**ఎం.పి బస్తిపాటి నాగరాజు**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో .కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తుందని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. ఏడాది పాలన పై ఎం.పి తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చేసిన విధ్వంసం, అరాచక పాలనతో విసుగు చెందిన ప్రజలు కూటమి ప్రభుత్వానికి 94 శాతం సీట్లతో అధికారం కట్టబెట్టారాన్నారు...ఎన్నికల్లో భారీ విజయాన్ని అందుకున్న కూటమి ప్రభుత్వం తొలి ఏడాది రెట్టింపు సంక్షేమం, రెట్టింపు పథకాలతో పాలన సాగిస్తుందన్నారు..సీ.ఎం చంద్రబాబు ఓ పక్క ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ మరో పక్క అభివ ృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావిస్తూ రాష్ట్రాభివ ృద్ధికి పాటుపడుతున్నారన్నారు.. రాష్ట్రంలో జరుగుతున్న అభివ ృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ అధినేత జగన్, ఆ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలతో ప్రభుత్వం పై విషం కక్కుతున్నారని మండిపడ్డారు..ప్రజలు జగన్ పార్టీని తిరస్కరించినా వారిలో మార్పు రావడం లేదని విమర్శించారు..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందాలన్న దుర్బుదితో వైసీపీ వారు ప్రభుత్వం పై బురదచల్లుతూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.. ఇక తల్లికి వందనం పథకం పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు అర్ధరాహితమన్నారు...గత ప్రభుత్వం ఇంట్లో అందరికి అమ్మ వడి ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇవ్వడంతో పాటు ఆ డబ్బుల్లో కోత విధించలేదానని ప్రశ్నించారు...తమ ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేశామని, గతంలో మాదిరిగానే పాఠశాలల నిర్వహణకు రూ.రెండు వేలు కేటాయిస్తే నిధులు దూర్వినియోగం చేస్తున్నారని ఆరోపిస్తున్నారన్న ఎం.పి నాగరాజు .. ఇప్పటికైనా జగన్ తో పాటు ఆయన పార్టీ నాయకులు ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలు మానుకొని, చేస్తున్న అభివ ృద్ధిని ప్రోత్సహించాలని..లేదా ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో రావన్నారు...

## కాలేజ్ సాబ్ జాకీర్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ జి వి ప్రవీణ్ కుమార్ రెడ్డి



రాజుపాలెం మండలం పల్లె వెలుగు జూన్ 15 ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలం, వెలవలి గ్రామానికి చెందిన కాలేసాబ్ జాకీర్ హుస్సేన్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న డా.జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి,వెలవలి పద్మనాభరెడ్డి, వెలవలి గోస్ లాజం,ఆవుల దస్తగిరయ్య, నవీన్ కుమార్ రెడ్డి, ఖాజావల్లి, అర్కట వేముల ఎల్వి రమణారెడ్డి,గడ్డం సత్యం రెడ్డి ,కాకర్ల షణ్ముఖ రెడ్డి, గోపవరం గగ్గుటూరి గౌస్ మోహిద్దీన్, భగత్ సింగ్ కాలనీ పట్నం మా భాష, 3 వ వార్డ్ సుబ్రహ్మణ్యం

## జంట ఇంద్రధనస్సుల కనువిందు



హొళగుంద. పల్లె వెలుగు జూన్ 15 మండలంలోని గజ్జహల్లి గ్రామంలో ఆదివారం సాయంత్రం నీలాకాశంలో జంట ఇంద్రధనస్సులు దర్శనమిచ్చాయి. తేలికపాటి వర్షం కురిసిన తరువాత ఎండ కాయడంతో ఆకాశంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతూ రెండు ఇంద్రధనస్సులు ఒకే చోట ప్రత్యక్షం కావడంతో సందర్శకులు ఆస్వాదించారు. ఈ దృశ్యాన్ని 'పల్లె వెలుగు' కెమెరాలో బంధించింది.

## ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరవ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ సార్ కి అన్యాక్రాంతమైన స్థలాలపై ఫిర్యాదు.



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల మున్సిపాలిటీకి చెందిన కోట్ల విలువైన స్థలాలలో మూడు ప్రధాన దేవాలయాల నిర్మాణాలు జరిగాయని ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ, విద్యార్థి ,యువజన ప్రజా సంఘ రాష్ట్ర నాయకులు డాక్టర్. జి .బాలస్వామి,, రామచంద్రుడు మంత్రి ఫరూక్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ లోని రామాలయం, ఎన్జీ.వోస్ కాలనీలోని రామాలయం, మరియు నాగులకుంట సాయిబాబా గుడి తదితర దేవాలయాలకు చెందిన స్థలాలు నంద్యాల మున్సిపాలిటీకి చెందినవిగా తెలిపారు. ఈ దేవాలయాల ప్రాంగాణాలలో నిర్మించిన కాంప్లెక్స్లకు సంబంధించిన నెలవారి అద్దెలు కొంతమంది ప్రైవేటు వ్యక్తులకు చేరిపోతుంది అన్నారు. వాస్తవంగా ఈ ఆదాయం నంద్యాల మున్సిపాలిటీకి ప్రభుత్వానికి చెందవలసి ఉందని ,మున్సిపాలిటీకి ఆదాయాన్ని గండి కొడుతున్నారు అని తెలిపారు. కొందరు గుత్తేదారులుగా వారి ఆస్తి అయినట్లు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు అని తెలిపారు. ఈ విషయంపై మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఈ కాంప్లెక్స్ లకు వచ్చేటువంటి ఆదాయం ప్రభుత్వానికి చెందే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా అన్ని సామాజిక వర్గాలకు కాంప్లెక్స్ లలో కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ద ృష్టికి కూడా తీసుకెళ్తాం అన్నారు. అదేవిధంగా ఈ విషయంపై న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ గౌరవ మంత్రి ఎన్.ఎం డి ఫరూక్ సార్ కి అన్యాక్రాంతమైన స్థలాలపై చర్యలు తీసుకోవాలని విన్నవించడం అయినది.

## దేవరగట్టు గట్టు మల్లయ్యకు ప్రత్యేక పూజలు





హొళగుంద. పల్లె వెలుగు జూన్ 15 దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు గిరి స్వామి, మనోహర్ స్వామి తెలిపారు. తెల్లవారు జాము నుండే స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు అయిన జలాభి షేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, బండారు చందన అభిషేకం తో పాటు ఆకుపూజ నిర్వహించి పూల మాల లతో స్వామి, అమ్మవార్లను అలంకరించారు, భక్తులు సాష్టాంగ నమస్కారం చేస్తూ మహిళలు ప్రతి మెట్టుకు ఒక్కో టెంకాయ కొడుతూ, పూలు పెడుతూ, కర్పూరం, బండారు, కుంకుమ అంటిస్తూ గిరిపైకి ఎక్కి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకు ని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## గ్రామీణ ఉపాధి హామీ పథకము నిధుల అవినీతిని అరికట్టి.సక్రమంగా ఉపయోగించాలి.

**ఉపాధి హామీ పథకం కార్మికుల బకాయి నిధులను విడుదల చేసి వారి ఖాతాల్లో జమ చేయాలి.**

**ప్రతి పేదవాడికి గ్రామీణ ప్రాంతాల్లో3 సెంటు పట్టణ ప్రాంతం 2 సెంట్లు ఇంటి స్థలాల దక్కింతవరకు ఉద్యమిస్తాం.**





పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లాలో గ్రామీణ ఉపాధి హామీ పనుల నిధులు సక్రమంగా వినియోగించకుండా అవినీతితోపక్కదారులు మల్లుతున్నాయని, గ్రామీణ కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేసి వారి ఖాతాలోకి జమ చేయాలని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతి పేదవాడికి గ్రామీణ ప్రాంతాల్లో3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, లేనిపక్షంలో ఉద్యమాల ద్వారా హక్కులను సాధిస్తామని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే ఎం యు)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. కే రాధాక ృష? ఎస్. బాబా ఫక్రుద్దీన్. తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బి కే ఎం యు) జిల్లా జనరల్ బాడీ సమావేశం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఉపాధ్యక్షుడు ప్రతాప్ అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, చేతి వ ృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(బి కే యం యు) జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల జిల్లా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కలచట్ల రాధాక ృష?, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. రంగనాయుడు, ఎస్ సంజీవులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి హరినాథ్, జిల్లా సహాయ కార్యదర్శి టి ప్రతాప్ లతోపాటు 22 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నాయకులు తెలిపారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక.

**యోగ మాసోత్సవం సందరరేగా పిజిఆర్ఎస్ ఉ.10:30 గం.లకు ప్రారంభం.**

**అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల. ఈ నెల 16వ తేదీ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్న నేపథ్యంలో సోమవారం ఉ.9:30 గం.లకు ప్రారంభం కావాల్సిన పిజిఆర్ఎస్ కార్యక్రమం ఉ.10:30 గం.లకు మార్పు చేశామని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కాల్ సెంటర్ ను సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు దరఖాస్తుల ప్రస్తుత సమాచారాన్ని "%ఎవవఎశీఢుఎ.ఖజూ.ప్రశీజ.ఱఅ%" వెబ్సైట్ లో తెలుసుకోవడంతో పాటు తమ అర్జీలను కూడ నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ఉదయం 10-30 గంటలకు అధికారులందరూ హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

### 13 ఏళ్ల తర్వాత కలిశారు.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011 - 12వ సంవత్సరం పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. విద్యార్థులు వారి యొక్క పూర్వ జ్ఞాపకాలను, జ్ఞాపకం చేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులతో విద్యార్థులు సరగా గడిపారు. 13 ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను గుర్తించుకుని, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు.ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులతో పాటు, విద్య నేర్పిన గురువులకు గుర్తింపు ఉంటుందన్నారుఈ కార్యక్రమంలో నాగేశ్వరీ, అక్బర్, వంశీ క ృష?, భాస్కర్, తిరుపాలు, విశ్వనాథ్, నజీర్, హరి క ృష?, వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో సమావేశం గొప్పగా సాగింది: కేంద్రమంత్రి పియూష్ గోయల్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశంపై కేంద్రమంత్రి పియూష్ గోయల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సీఎం చంద్రబాబుతో గుంటూరులో తాను సమావేశమైనట్లు తెలిపారు. ఈ భేటీ అత్యంత ఫలవంతంగా జరిగిందని, రాష్ట్ర అభివ ృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై తాము చర్చించినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో చేపట్టనున్న వివిధ అభివ ృద్ధి కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో తాను లోతైన చర్చలు జరిపినట్లు కేంద్రమంత్రి పియూష్ గోయల్ వివరించారు. ప్రత్యేకించి, ఆంధ్రప్రదేశ్లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రధానంగా ద ృష్టి సారించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్ర సమగ్రాభివ ృద్ధి, పారిశ్రామిక రంగంలో నూతన అవకాశాల కల్పన వంటి అంశాలు తమ సంభాషణలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, వారి జీవితాల్లో సానుకూల పరివర్తన తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న క ృషికి కేంద్ర ప్రభుత్వం తరఫున సంపూర? మద్దతు ఉంటుందని పియూష్ గోయల్ హామీ ఇచ్చారు.

పల్లె వెలుగు



# సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం

## రాయలసీమ ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుపై వత్తిడి పెంచండి.

### మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలకు మీ స్థాయేంటో తెలిసికోండి

### టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు తప్పకుండా పదవులు వస్తాయి.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి

నంద్యాల జూన్ 15 . పల్లె వెలుగు ):రాయలసీమ రైతులకు మేలుజరిగేలా నిర?యాలు తీసుకోవాలని, నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృషా?నదిపై తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం రాయలసీమ మంత్రులు, ఎం. పి లు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వత్తిడి పెంచి రాయలసీమ శాశ్వత కరువు, వలసల నిర్మూలనకు కృషి చేయాలని, ఇప్పటికే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తాను పలు మార్లు సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్ళామని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలు చేయాలనుకునే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని నంద్యాల జిల్లా లోని కొందరు టీడీపీ నేతలకు చురకలు అంటిస్తూ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. ఆదివారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన చైర్మన్ గా వై. నాగేశ్వరావు పదవి ప్రమాణ స్వీకార సభలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో బైరెడ్డి మాట్లాడుతూ ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టయ్ అంటూ మహాకవి గురజాడ అప్పారావు కవితను ఉటంకిస్తూ ప్రజా ప్రతినిధులు ఒట్టి మాటలు కాకుండా రాయలసీమ రైతులకు గట్టిమేలు తలపెట్టేందుకు కృషి చేయాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా, ఉమ్మడి కర్నూలు జిల్లాకు రెండు పర్యాయాలు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా తాను బాధ్యతగా పనిచేసి ప్రజా సేవలో కొనసాగుతున్నానని, ప్రస్తుతం నంద్యాల ఎంపీగా తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి కూడా ప్రజా సేవచేస్తున్నారని అది తెలుగుదేశం పార్టీ వల్లే సాధ్యమైనందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి గుర్తు చేశారు. నంద్యాల జిల్లాలో కొందరు టీడీపీలో భాధ్యతాయుత పదవుల్లో ఉంటూ గ్రూప్ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయం చేయాలనే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని టీడీపీలో గ్రూప్ కట్టేవారికి బైరెడ్డి చురకలు అంటించారు. టీడీపీని నమ్ముకొని ఉన్న వారికి పదవులు వస్తాయి అన్నవాటికి ఎన్ ఎం డి ఫరూక్ నిదర్శనమని, ఎన్ టీ ఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ఫరూక్ నిజమైన టీడీపీ కార్యకర్తగా ఉండడం వల్లే ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పీకర్ గా, డిప్యూటీ స్పీకర్ గా, పలు మార్లు రాష్ట్ర మంత్రి గా, ప్రస్తుత రాష్ట్ర మంత్రి గా ఫరూక్ ప్రజా సేవ చేయడం జరుగుతుందని బైరెడ్డి వివరించారు. తాను ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు గా ఉన్న సమయంలో వై. నాగేశ్వరయాదవ్ చురుకైన టీడీపీ కార్యకర్త అని పార్టీని నమ్ముకున్నందుకు సీఎం చంద్రబాబు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ లిమిటెడ్ కు అధ్యక్షులుగా నాగేశ్వరయాదవ్ కు అవకాశం ఇచ్చారని, ఈ పదవి రైతుల మేలుకోసం ఉపయోగించాలని బైరెడ్డి నాగేశ్వరయాదవ్ కు సలహా ఇచ్చారు.



## ఎంత సంబరం

### గేలి చేశారు!గప్ చిప్ గా ఉన్నారు!



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 15: కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అయిపోయింది. అమ్మఒడి ఇదిగో అదిగో అన్నారు. ఎక్కడా! ఇంతకు డబ్బులు వేసేది ఉందా లేదా? జనాన్ని మోసం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందంటూ గేలి చేశారు వ్యంగంగా మాట్లాడారు. గత కొద్ది కాలం నుండి వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకులు బాబు ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తూ వచ్చారు. ప్రస్తుతం గత మూడు రోజుల నుండి తల్లికి వందనం పేరుట విద్యార్థిని విద్యార్థుల అకౌంట్లో డబ్బులు జమ అవుతూ ఉండడంతో ప్రతిపక్ష నాయకుల నోర్లు మూతపడుతూ ఉన్నాయి. నాలుగు రోజుల క్రితం బండి ఆత్మకూరులో సిమెంటు రోడ్లు ప్రారంభించడానికి వచ్చిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని సైతం కొందరు మహిళలు అమ్మఒడి విషయంపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ విషయంపై బుడ్డా రాజశేఖర్ రెడ్డి మహిళలను సముదాయించే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని నెరవేరుస్తూ వస్తున్నామని కాస్త ఓపిక పడితే ప్రభుత్వం ప్రకటించిన మేరకు అన్ని పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందని నచ్చజెప్పారు. ఈ సంఘటన తర్వాత రెండు రోజులకే తల్లికి వందనం పథకం అమలు కావడంతో ఎమ్మెల్యేను ప్రశ్నించిన మహిళలు సైతం గప్చిప్ గా ఉన్నారు. గత ప్రభుత్వం అమ్మ ఒడి పేరుట కుటుంబంలో ఒకరికే పథకాన్ని అమలు చేసిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తూ ఉండటంతో మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజలు ఎంతో సంబరపడుతున్నారు. బండి ఆత్మకూరు కు చెందిన యూనిస్ ఖాన్ గౌండ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఆవేద్ ఖాన్, సోహెల్ ఆదిల్, ముగ్గురు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నారు ఈ ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం పథకంలో 39 వేల రూపాయలు అకౌంట్ లో పడ్డాయి. తమలాంటి పేద కుటుంబాలకు తల్లికి వందనం పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఈ పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం మునుముందు పేద ప్రజలకు మరిన్ని పథకాలను అమలు చేయాలని యూనిస్ ఖాన్ కోరుకుంటున్నాడు. ఇదే విధంగా ప్రతి కుటుంబంలోనూ తల్లికి వందనం పథకంలో ప్రజలు లబ్ధి పొందుతూ చంద్రబాబు ప్రభుత్వం పై ప్రజలు అర్చం వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్రములోని ప్రతి గ్రామ పంచాయటిలో గ్రామ సభలు నిర్వహించాలి,

### -రాష్ట్ర అధ్యక్షులు రామ కృష్ణారెడ్డి



నంద్యాల జూన్ 15 . పల్లె వెలుగు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక నంద్యాల జిల్లా కార్యవర్గ సమావేశం నంద్యాల జిల్లా కార్యాలయములో జిల్లా ఉపాధ్యక్షుడు గంగాదర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు రామ కృష? రెడ్డి , ప్రత్యేక అతిధులుగా నెల్లూరు జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శి అడ్వొకేట్ శివ పార్వతి, అనంతపురం నుండి జిల్లా అధ్యక్షులు అల్తాఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబ శివుడు, జిల్లా కోశాధికారి టి వి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుమల్ల రహీమ్ మరియు నంద్యాల జిల్లా లోని ఏడు మండలాల నుండి యాభై మంది సభ్యులు హాజరు కావడం జరిగింది.జులైలో జరుగనోయే గ్రామ సభలు రాష్ట్రము లోని ప్రతి గ్రామ పంచాయయితీ లో వారం రోజుల పాటు జరగాలని పంచాయతి రాజ్ చట్టాములో తెలిపినట్టు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.గ్రామ సభలు సక్రమంగా జరిగినప్పుడే గ్రామ స్వారాజ్యం అమలు అవుతుంది. ప్రభుత్వ పాలనలో ప్రజలు ప్రత్యక్షంగా పాల్గొన్నపుడే నిజమైన ప్రజాస్వామ్యం అమలు జరిగింట్టు, కావున గ్రామ సభలు లో ప్రజల ఎక్కువ సంఖ్య లో పాల్గొనాలని ఐక్య వేదిక మండల భాద్యులకు పిలుపునియ్యడం జరిగింది.




## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న పోలీసులు





### -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆదేశాలు

నంద్యాల పల్లె వెలుగు :నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జీవనోపాధికి వారు చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



## "గోస్పాడు గ్రామంలో మంత్రి సతీమణి పేరు మీద నిర్మాణం కాబోతున్న మస్జీద్ ఏ షేహనాజ్ శంకుస్థాపన.







### రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ".

పల్లె వెలుగు నంద్యాల. గోస్పాడు గ్రామంలో మస్జీద్ ఏ షేహనాజ్ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ , తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , చాబోలు ఇలియాస్ , మనియార్ ఖలీల్, హుస్సేన్ సాహెబ్, దూదేకుల హుస్సేన్, జబ్బార్ మౌలాన, అబ్దుల్ సలాం మౌలాన, యాసీన్ మౌలాన, మాబాషా మౌలాన తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తన చేతులా మీదుగా మస్జీద్ యొక్క శంకుస్థాపన చేసి ఇస్లామిక్ పండితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం మస్జీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఎన్ఎండి ఫరూక్ గోస్పాడు గ్రామంలో అన్ని వసతులతో మస్జీద్ లేకపోవడంతో ముస్లిం మరియు దూదేకుల సోదరులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసి ఇక్కడ మస్జీద్ నిర్మాణం కొరకు సహకరిస్తామని తెలియజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిజం చేస్తూ మా గోస్పాడు గ్రామానికి విచ్చేసి అన్ని వసతులతో కూడిన మస్జీద్ శంకుస్థాపన కార్యక్రమానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ చంద్రన్న ప్రభుత్వం రాష్ట్రంలోని మైనారిటిల సంక్షేమం కొరకు కట్టుబడి ఉంటూ ఎన్నో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ఆమలు చేస్తుందని అన్నారు.కూటమి గెలిచిన సంవత్సరంలోనే నంద్యాల జిల్లాలో దాదాపు 10 కోట్ల రూపాయల నిధులతో మస్జీద్ షాది ఖానా ఈద్గా మరమ్మత్తులు ప్రహరీ గోడల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.తల్లికి వందనం పథకం ద్వార 5 లక్షల మైనారిటీలకు లబ్ధిపొందడం జరిగిందన్నారు. ప్రార్ధనలయాలు దైవ చింతన, సేవగుణాన్ని పెంచి మానసిక ప్రశాంతతను అందిస్తాయాన్నారు. అటువంటి గొప్ప ప్రార్ధనాలయాల్లో ఒకటైన మస్జీద్ నిర్మాణం కొరకు ఈరోజు శంకుస్థాపన చేసుకోవడం ఎంతో సంతోషదగ్గ విషయమన్నారు. ఈ మస్జీద్ నిర్మాణం కొరకు తాను అన్నివిధాలుగా సహకరిస్తానని హామీనిచ్చారు. అనంతరం ఈ మజీద్ కోసం స్థలాన్ని దానం చేసిన టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ హుస్సేన్ సాహెబ్ ని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఇస్లామిక్ విద్యావేత్తలు, గోస్పాడు గ్రామ టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి కొరుకు ప్రజా ప్రతినిధులు స్పందించాలి

### అప్పటి వైసీపీ ప్రభుత్వం వల్లనే విద్యార్థులకు అన్యాయం

### పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న డిమాండ్

కడప పల్లె వెలుగు జూన్ 15 గత వైసిపి ప్రభుత్వం 2020లో కడపలో వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, ఢిల్లీలో కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకుండానే విశ్వవిద్యాలయం కొనసాగుతుండడం ఆశ్చర్యానికి గురి చేసిందని ప్రస్తుత వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైనాన్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి విశ్వనాథ కుమార్ తన పోస్టు రెన్యువల్ చేయడంలో ముందుండి సమస్యలపై ఏ రోజు కూడా ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మరియు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో విఫలమయ్యారని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మండిపడ్డారు.కడప నగరంలో ఆదివారం పిడిఎస్ యు రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో మాట్లాడుతూ... వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం విద్యార్థులుకు పరీక్షలు జరుగుతున్నాయని మొదటి బ్యాచ్ నెలలో కోర్సు పూర్తవుతాయని వారికి ఎటువంటి సివోఏ ధ్రువపత్రం లేకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని, 2020లో ప్రారంభమైన విశ్వవిద్యాలయం అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బామ్మర్ది ఈ సీ సురేంద్రనాథ్ రెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రార్ గా అర్హత లేకపోయిన ప్పటికీ కొనసాగించారని అందుకే వైయస్సార్ ఆర్కిటెక్చర్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం మరియు యోగి వేమన విద్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు లక్షలాది రూపాయలు అభ్యర్థులు దగ్గర నుండి తీసుకొని భర్తీ చేశారన్నారు. కావున ఉమ్మడి జిల్లాకు చెందిన అధికార పార్టీ చెందిన ప్రజాప్రతినిధులు దృష్టి సారించి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ఢిల్లీలో ఉన్న కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి పొందేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా నగర నాయకులు ముబారక్ భాష,మహేష్ లు పాల్గొన్నారు.



# బుట్టా ప్రతుల్ కి ఘన సన్మానం

### రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు హర్షాతిరేకంగా అభినందనలు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు, జూన్ 15: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులుగా బుట్టా ప్రతుల్ నియమితులైన సందర్భంగా పట్టణంలోని మాచాని మెమొరీ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా సాగింది. పోటెత్తిన జనసంద్రం మధ్య భారీ గజమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు, పూల మాలలతో ఎమ్మెల్యే స్థాయిలో సన్మానం జరగడం విశేషం. బుట్టా ప్రతుల్ కి ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పార్టీ యువజన విభాగాలు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తమ మనసూర్తే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివనీలకంఠ హాజరై ప్రతుల్ ని సన్మానించి ఆశీర్వచనాలు అందజేశారు. పార్టీ యువజన విభాగానికి బుట్టా ప్రతుల్ గారి లాంటి చైతన్యవంతమైన నాయకుడు రావడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ%ా "ప్రతుల్ యువతలో ప్రత్యేకమైన ఆదరణ పొందారు. ఆయన నాయకత్వం పార్టీకి మరింత శక్తి నిచ్చే విధంగా ఉంటుంది. రాష్ట్ర స్థాయిలో ఆయనకు పదవి లభించడం ఎమ్మిగనూరు అభిమానం. ఇది ప్రతి కార్యకర్తకూ గర్వకారణం" అని పేర్కొన్నారు. కార్యక్రమానికి యూత్ నేతలు, మహిళా శక్తి, పెద్ద ఎత్తున ప్రజలు హాజరై వేడుకను విజయవంతంగా నిర్వహించారు.





# మల్లేశ్వర మహత్యం....!





## రక్త తర్పణం....
## దేవరగట్టు బన్ని ఉత్సవాలు....
## కర్రలు సమరం కాదు ఊరేగింపు...
## దివిటీలు ఉండాల్సిందే....

దేవరగట్టు కొండపై వెలసిన మాలమల్లేశ్వర స్వామి సన్నిధిలో దసరా రోజు భక్తుల నడుమ జరిగే భీకర కర్రల సమరం ఈసారి జరుగుతుందా.. అయితే ఎలా.. ? అర్ధరాత్రి నుండి తెల్లవారే వరకు చీకట్లో కర్రలు.. దివిటీలతో గుంపులు గుంపులుగా తలలు పగిలే రీతిలోకొట్టుకునే ఈ క్రీడను నిలురించేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలేంటి. కర్రల సమరానికి సమయం దగ్గర పడుతుండడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలే కాదు.. పొరుగునేఉన్న కర్నాటక ప్రజలు సైతం ఎంతో ఆసక్తితో.. ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

**రక్త తర్పణం....** దేవరగట్టు ఉత్సవాలు ఎలా మొదలైందనే విషయంపై స్థానికంగా రకరకాల కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఉండే కొండల మధ్య పూర్వం మునులు తపస్సు చేస్తూ ప్రశాంతంగా జీవనం గడిపేవారు. వీరికి అతి సమీపంలోనే మణి , మల్లాసుర అనే రాక్షులు కూడా నివాసం ఉంటూ ఆధ్యాత్మిక కార్యక్రమాలను అడ్డుకునే వారు. రాక్షసుల విక ృత చేష్టలను భరించలేకపోయిన మునులు తమను కాపాడాలంటూ పార్వతీ పరమేశ్వరులను వేడుకుంటారు. పార్వతీదేవి గంగిమాలమ్మ రూపంలో ప్రత్యక్షమై రాక్షసులతో యుద్ధం చేసి వారిని ఓడిస్తుంది. రాక్షసులు చచ్చేముందు తమ చివరి కోరికగా తమకు నర బలులు సమర్పించాలని కోరుకుంటుంది...అందుకు అమ్మ అంగీకరించక పోవటంతో..... కనీసం ఐదు చుక్కల రక్తమైనా ఇవ్వాలని ప్రాధేయపడగా పార్వతీదేవి అంగీకరిస్తుంది. అందుకు నిదర్శంగానే నేటికీ రక్షపడి దగ్గర కాంఛాబీరా వంశస్థులు రక్త తర్పణం చేస్తారు. మణి , మల్లాసుర రాక్షస సంహారం విజయదశమి రోజున జరగడంతో ప్రతి ఏటా దేవరగట్టులో విజయదశమి నాడు పెద్ద ఎత్తున ఉత్సవం నిర్వహిస్తుంటారు.

**బన్ని ఉత్సవం అంటే ఏమిటి..?** విజయ దశమి రోజు ఈ కర్రల సమరం ఎందుకు జరుగుతుంది. మాలమల్లేశ్వర స్వామి కల్యాణం ఎలా జరిగింది ఓ సారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. దసరా వచ్చిందంటే చాలు రాష్ట్ర వ్యాప్తంగా అందరి ద ృష్టి కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టు వైపే ఉంటుంది. విజయదశమి రోజున అర్ధరాత్రి దేవరగట్టు కొండల్లో ఉత్సవ మూర్తులను తీసుకెళ్లేందుకు 3 గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు పోటీపడే ద ృశ్యాన్నితిలకించేందుకు లక్షలాది మంది వస్తారు. దాదాపు 800 అడుగుల ఎత్తైన కొండల్లో వెలసిన మాలమల్లేశ్వర స్వామి వద్ద బన్ని ఉత్సవాల్లో భాగంగా వేలాది మంది భక్తులు కర్రలు ధరించి కాగడాల వెళుతురులో నిర్వహించే ఊరేగింపు కొన్నిసార్లు గగుర్పాటు కలిగిస్తుంది.దసరా రోజున అర్ధరాత్రి జరిగే ప్రధాన ఘట్టం జైత్రయాత్ర. హొళగుంద మండలంలోని నెరణికి, నెరణికి తాండ ,కొత్తపేట తదితర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు కర్రలు చేతపట్టుకుని కాగడాల వెళుతురులో జైత్రయాత్రలో పాల్గొంటారు. ఉత్సవ మూర్తులను దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడే ద ృశ్యాలు కనువిందు చేస్తాయి. కర్రలు చేత ధరించి ఒకరకమైన డిర్ర్.ర్ర్.ర్ర్.ర్ర్...గోపరాక్ .. బహు పరాక్ .. అను శబ్ధం చేస్తూ వెళ్లే ద ృశ్యాలు.. ఒకరినొకరు కొట్టుకుంటున్నట్లు కనిపిస్తాయి. స్వామి మాకే దక్కాలి.. అంటూ కాదు.. మాకే నంటూ 3 గ్రామాల ప్రజలు గుంపులు గుంపులుగా వచ్చివిచక్షణా రహితంగా కర్రలతో కొట్టుకోవడం అనేది స్థానికుల ద ృష్టిలో వినోద క్రీడ. అందుకే ఏడాదికోసారి జరిగే ఈ ఉత్సవాలను తిలకించేందుకు లక్షలాది మంది సాయంత్రమే తరలివచ్చి కొండలపై కాస్త జాగా దక్కించుకుని తెల్లవార్లు జాగరణ చేసి మరీ ఉత్సవాలను తిలకిస్తారు.

**కర్రల సమరం కాదు... ఊరేగింపే** దేవరగట్టు ఉత్సవాల్లో ప్రధానమైన ఘట్టం జైత్రయాత్రలో జరిగేది కర్రల సమరం కాదని.. కేవలం ఊరేగింపు మాత్రమే. కర్రల పై భాగాన రింగులు అమర్చుకుని శబ్దం చేసుకుంటూ ఊరేగింపులో పాల్గొంటుంటారు. భక్తి శ్రద్ధలతో జరిగే ఈ కార్యక్రమం కర్రలతో కొట్టుకునే కార్యక్రమంలా ప్రచారంలోకి వచ్చింది. పూర్వకాలం నుండి ఇప్పటి వరకు ఇదే ఆచారం కొనసాగుతోందని.. కొట్టుకోవడం జరగదు..తరతరాలుగా వస్తున్న ఆచార క్రీడ మాత్రమే .

**గిరి స్వామి**
**భవిష్యవాణి వినిపించే ఆలయ ప్రధాన అర్చకుడు...**
**దివిటీలు ఉండాల్సిందే...**

దేవరగట్టులో విజయదశమి పర్వదినాన అర్ధరాత్రి సమయం నుంచి జైత్రయాత్ర కొనసాగుతుంది. పూర్వం కొండలపై విద్యుత్ సౌకర్యం లేక దివిటీలతో కొండపైకి వెళ్లే వారు. విష పురుగులు, అడవి జంతువుల బారి నుండి రక్షణ పొందేందుకు కాగడాలు, దివిటీల వెలుతురులో మారణాయుధాలు చేత ధరించి వెళ్లే వారు. ఇప్పుడు విద్యుత్ సౌకర్యం కల్పించినా దివిటీలు, కాగడాలు ఉండాల్సిందే. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ... విజయ దశమి రోజున రాత్రి స్వామి వారి కళ్యాణోత్సవం మొదలు ఉత్సవ మూర్తులను సింహాసనం కట్టమీద అధిష్టించే వరకు జరిగే కార్యక్రమాలన్నింటినీ కలిపి బన్ని ఉత్సవంగా పేర్కొంటారు.

**బసవరాజుజి కాంఛాబీరా వంశస్థుడు...**



నాగేంద్ర కర్నూలు బ్యూరో











# జర్నలిస్టు ముసుగులో కొంట్రాక్టు దందాన. ?



**అధికారులను భయభ్రాంతులకు గురి చేసి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏ జర్నలిస్ట్. కాంట్రాక్టర్ అవతారంతో చేసిన ప్రతి పని నాణ్యత గాలికి. కాంట్రాక్టర్ ఏ జర్నలిస్ట మజాకా.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో ఒక జర్నలిస్ట్ కాంట్రాక్టు దందా జోరుగా సాగిస్తున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. జర్నలిస్టుగా ఉంటూ కాంట్రాక్టు పనులు దక్కించుకుంటూ చేసే పనులలో నాణ్యత లేకుండా చేస్తుండడంతో జర్నలిస్టు చేసిన పనులపై, పై అధికారులు పరిశీలిస్తే కిందిస్థాయి అధికారుల పరిస్థితి ఏంటి ? అని వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అధికారులు లబోదిబో అంటూ నోరు, నెత్తి కొట్టుకుంటున్నారు. నంద్యాల జిల్లాలో ఎక్కడపడితే అక్కడ నాడు నేడు పనులతో పాటు గ్రామాలలో వేస్తున్న డ్రైనేజీ కాలువలు, సిసి రోడ్లు, మట్టి రోడ్లు ఇతరత్రా ఏ పనులైన ఇతనికే కావాలని అధికారులకు భయాందోళన గురి చేస్తు పనులు దక్కించుకుంటున్నాడని విమర్శలు గుప్పుమంటున్నాయి. ఏదేమైనా ఒక జర్నలిస్టుగా ఉంటూ ప్రజలకు, ప్రభుత్వానికి వారిదిగా ఉంటూ ప్రభుత్వం చేసే అభివ ృద్ధి పనులను ప్రజల చూపించవలసిన జర్నలిస్టు ఏకముగా కాంట్రాక్టు దందా ఎన్నుకొని చేసే ప్రతి పనిలోనూ నాణ్యత గాలికి వదిలేసాడని , జర్నలిస్టు చేసిన పనులు అధికారులు పరిశీలించడానికి కూడా అధికారులు వెనకంజ వేస్తున్నారని, అధికారులు ఏమి తోచిన పరిస్థితుల్లో ఖామోష్ అంటూ నిశ్శబ్దంగా ఉండిపో వలసిన పరిస్థితి ఏర్పడిందని అధికారుల నుండి బాహాటముగా జర్నలిస్టుపై విమర్శలు గుప్పుమంటున్నాయి అని జిల్లాలో బాహాటముగా విమర్శలు వస్తున్నాయి. జర్నలిస్ట్ కాంట్రాక్టు పనులను దక్కించుకొని గ్రామాలలో నాణ్యత లేని పనులు చేస్తున్నాడని గ్రామ ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. గ్రామాలలో జర్నలిస్టు దక్కించుకున్న పనులు నాణ్యత లేకపోవడంతో గ్రామ ప్రజలు అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లిన అధికారులు ఏమి చేయలేని పరిస్థితిలో ఉండిపోయారని గ్రామస్తులు వాపోతున్నారు. జర్నలిస్టు పనులతో అధికారుల పరిస్థితి ఎనక చూస్తే నోయి, ముందు చూస్తే గొయ్యి అనే విధంగా అధికారుల పరిస్థితి దారుణంగా ఏర్పడిందని, జర్నలిస్టుకు ఏ పనిలో మందలించినా అధికారులపై లేనిపోని అవాకులు చివాకులంటూ అధికారులపై పేపర్లలో విమర్శలతో వాడరాని పదజలాలతో అధికారులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, అధికారులు మౌనంగా ఉండి పోవాల్సి వస్తుందని విమర్శలు వస్తున్నాయి. కాంట్రాక్ట్ అవతారం ఎత్తిన జర్నలిస్ట్ మొన్నటికి మొన్న బండి ఆత్మకూరు మండలంలో పి ఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పనులు దక్కించుకొని అక్కడ నాణ్యత లేని పనులు మొదలు పెట్టడంతో స్థానికులు స్థానిక ఎమ్మెల్యేకి ఫిర్యాదు ఇవ్వగా జర్నలిస్టు చేసే పనులు నాణ్యత లేవని తెలియడంతో ఎమ్మెల్యే జర్నలిస్టును మందలించడంతో జర్నలిస్టు అక్కడి నుండి తట్టా బుట్టా సర్దుకొని తోక ముడుచుకొని భాగోభాగో అంటూ పారిపోయినట్లు బండి ఆత్మకూరు గ్రామస్తులు వాపోతున్నారు. జర్నలిస్టుగా ఉంటూ కాంట్రాక్టు పనులు దక్కించుకుంటే తన పనులు మూడు పువ్వులు ఆరు కాయల్లాగా విస్తరింపజేసి నాణ్యత లేని పనులు చేసి ప్రభుత్వానికి గండి కొట్టి తన ఆదాయానికి మరింత బలోపేతం గా చేసుకునే విధంగా జర్నలిస్టు అనే పదం అడ్డుపెట్టుకొని కాంట్రాక్టు పనులలో రాజ్యమేలుతున్నాడని బాహాటముగా విమర్శలు వస్తున్నాయి. జిల్లాలో ఒక జర్నలిస్టుగా ఉంటూ అధికారులను భయభ్రాంతులకు గురి చేసి కాంట్రాక్టు పనులు దక్కించుకోవడం ఆంతర్యం ఏమిటని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. జర్నలిస్టు చేసిన పనులు నాణ్యత లేకపోవడంతో అధికారులు బిల్లులు చేయడం ఆలస్యమైన అధికారులపై జర్నలిస్టు తన పెన్నుకు పదును పెడుతున్నాడని అధికారులు భయాందోళన గురవుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఏదేమైనా జిల్లాలో జర్నలిస్టుగా ఉంటూ కాంట్రాక్ట్ అవతారం ఎత్తిన జర్నలిస్టును ప్రభుత్వం గుర్తిస్తుందా ? కాంట్రాక్టు పనులు అధికారులు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లాలో జర్నలిస్టు చేసిన ప్రతి పనిని క్షుణ?ంగా నాణ్యత పరిశీలించి, నాణ్యతలేని పనులు ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు . ప్రభుత్వం ఏ మేరకు స్పందించి చర్యలు తీసుకుంటుందో వేసి చూద్దామా. ?

# నాగారం మున్సిపాలిటీ. అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ







**డబ్బులు ఇస్తే అభయహస్తం లేకుంటే అంతు చూస్తాం అంటున్న మున్సిపల్ కమిషనర్, టీపీవో శ్రీదేవి**

**అటు చూస్తా. ఇటు చూడ అంటున్న టీ పీ వో శ్రీదేవి**

అక్రమ నిర్మాణాలు చేసుకోవాలనుకునే వారు నాగారం మున్సిపాలిటీని అనువైనదిగా ఎంచుకుంటున్నారు. ఇందుకు కారణం అక్రమ నిర్మాణాలకు కమిషనర్ భాస్కర్ రెడ్డి, టిపివో శ్రీదేవిలు తమ సంపూర? సహకారాలు అందజేయడమే. వీరు తమని ప్రసన్నం చేసుకున్న వారికి సహకరిస్తారు లేకపోతే కూల్చివేతలు చేపడుతారు. తమ చేయి తడిపితే అభయహస్తం లేకపోతే అంతు చూస్తాం అన్నట్లుగా కమిషనర్, టిపివోలు వ్యవహరిస్తున్నారు. ఇందుకు నిదర్శనం బుధవారం అక్రమ నిర్మాణం అంటూ రాంపల్లి సర్వే నంబర్ 382లోని ఒక పాఠశాల నిర్మాణాన్ని కూల్చి వేశారు కానీ ఇదే అధికారులు మున్సిపాలిటీలో జరుగుతున్న సెల్లార్లు, షెడ్లను మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. అందుకు కారణం అధికారులకు భారీగా ముడుపులు ముట్టడమేనని బహిరంగంగానే స్థానికులు చర్చించుకుంటున్నారు. నేషనల్ మార్ట్ ఎదురుగా స్టిల్ట్ ప్లస్ టు అనుమతులు తీసుకొని సెల్లార్‌తో పాటు అదనపు అంతస్తులను నిర్మిస్తున్నా కూడా మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వెస్ట్ గాంధీ నగర్‌లో ప్రధాన రహదారి వెంబడి అనుమతులు లేకుండా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా కూడా మున్సిపల్ అధికారులకు కనిపించదు. ఇవి కేవలం కొన్ని ఉదాహరణలు మాత్రమే.

**ఆదాయ వనరులుగా అక్రమ నిర్మాణాలు :** నాగారంలో



విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు కమిషనర్, టిపీవోలకు ఆదాయ వనరులుగా మారిపోయాయి. మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయాన్ని తమ జేబుల్లోకి మళ్లించుకుంటున్న ఇలాంటి అధికారులను తక్షణమే విధుల నుంచి తొలగించాలని నాగారం మున్సిపల్ వాసులు కోరుకుంటున్నారు. మరి ఇప్పటికైనా నాగారం మున్సిపల్ కమిషనర్, టీపీవోలు అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతారో లేక తమపై వస్తున్న ఆరోపణలను నిజం చేస్తారో వేచి చూడాలి.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని చీర్యాలలోని ఎన్ఎస్ఆర్ బ ృందావనం, చీర్యాల గేటెడ్ కమ్యూనిటీ లోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి కి జిల్లా మాజీ వైస్ చైర్మన్ పి వెంకటేష్ ఆధ్వర్యంలో పి.శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ బి రమేష్, కాలనీవాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్రాగు నీటి సమస్యలు కాలనీలలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ని కలిశారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యలను పరిష్కరించేలా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## కోటగుళ్లలోఅసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ తిరుపతి పూజలు



**భూపాలపల్లి జూన్ 15 పల్లె వెలుగు ప్రతినిధి** :గణపురం మండలంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో అసిస్టెంట్ కమాండెంట్ ఆబ్లిక్ డిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ పైడిపెల్లి తిరుపతి కుటుంబ సమేతంగా ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆలయ అభివ ృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని డిఎస్పీ తిరుపతి ఈ సందరరేగా అన్నారు.



# ఈనెల 17న భూపాలపల్లికి రానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**- పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు..**

**భూపాలపల్లి జూన్ 15 పల్లె వెలుగు ప్రతినిధి**: ఈనెల 17 మంగళవారం రోజున నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని, పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు.ఆదివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మంగళవారం రోజున ఉదయం పది గంటలకు నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలం చెన్నాపూర్ గ్రామ శివారులో రూ.200 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మంజూరునగర్ 8 ఇంక్లైన్ రోడ్డులో చర్చి ఎదురుగా ఉన్నటువంటి మైదానంలో మంజూరునగర్(భూపాలపల్లి), ధర్మరావుపేట(గణపురం మండలం), నవాబుపేట(చిట్యాల మండలం) గ్రామాలల్లో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని జెన్కో లో సింగరేణి మరియు జెన్కో అధికారులతో వేరువేరుగా నిర్వహించే సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.మొరంచపల్లి గ్రామం నుండి మంజూరునగర్ లోని సభావేదిక వరకు పెద్ద ఎత్తున ద్విచక్ర వాహనాల ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

**మంజూరునగర్ లోని సభాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..**

ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం అనంతరం మంజూరునగర్ లోని సభా ప్రాంగాణాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సింగరేణి, జెన్కో, పోలీసు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఈ నెల 20న ఏపీ, తెలంగాణ బంద్..



**హైదరాబాద్ జూన్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** ఈ నెల 20న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బంద్ కు మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఆపరేషన్ కగార్ ను నిరసిస్తూ బంద్ ను చేపడుతున్నట్లు వెల్లడించారు.ఈ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖను విడుదల చేశారు. అటు మావోయిస్టుల బంద్ ప్రకటన నేపథ్యంలో ఏ ఓ బి,తెలంగాణ –ఛత్తీస్ గఢ్ సరిహద్దులు, ఏజెన్సీ ఏరియాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు.

# ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండ ను వెంటనే ఆపాలి.

**హైదరాబాదులో జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని.**

**సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో పోస్టర్ల విడుదల**




**మంచిర్యాల బ్యూరోటీ జూన్ 15, పల్లె వెలుగు** ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న హత్యాకాండను వెంటనే ఆపాలనీ తేదీ: 17న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని శ్రీరాంపూర్ కాలనీలోని ఐ ఎఫ్ టి యు కార్యాలయం వద్ద మహా ధర్నా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందరరేగా డి. బ్రహ్మానందం సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కోల్డ్ బెల్ట్ కార్యదర్శి మాట్లాడుతూ..... భారతదేశంలోని దండకరణ్య ప్రాంతంలో స్థానిక సాయుధ పోలీసులతో పాటు కేంద్ర పారా మిలిటరీ బలగాలతో, క్యాంపులు పెట్టి నిరంతర కూ బింగ్ ఆపరేషన్ల తో యుద్ధ వాతావరణాన్ని కేంద్ర ప్రభుత్వం తలపిస్తుందనీ, ఇటీవల కర్రే గుట్టల ప్రాంతాన్ని వేలాది మంది సాయుద బలగాలతో చుట్టుముట్టి 31 మందిని ఎన్కౌంటర్ల పేరిట కాల్చి చంపారన్నారు.. చనిపోయిన వారి వివరాలు వెల్లడించడం కానీ అన్ని శవాలను వారి కుటుంబాలకు అప్పగించడం గాని జరగలేదు. 31/ 5/2025.న మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబల కేశవరావు ను పట్టుకొని హత్య చేయుట కాక అతని శవాన్ని కూడా వారి కుటుంబీకులకు ఇవ్వడానికి నిరాకరించింది. చివరికి అతని చిత భాస్వాన్ని కూడా తీసుకెళ్లడానికి అనుమతించలేదు. అంతేకాక అతని సంస్మరణ సభకు కూడా అతని స్నేహితులు దూరపు బంధువులు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇది అత్యంత దుర్మార్గం కోవార్డుల సహాయంతో పట్టుకొని వారిని చిత్రహింసలు పెట్టి చంపి ఎన్ కౌంటర్ల పేరుతో కట్టు కథలు అల్లుతున్నారు. మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతున్నట్లు మీడియాలో అనేక కథనాలు వచ్చాయి సూటిగా చెప్పాలంటే మధ్యయుగాలలో జంతువులను వేట ఆడినట్లు వేట కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రాంతంలోని ఆదివాసులు ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరి మరణ వార్త వినాల్సి వస్తుందని భయానక పరిస్థితుల్లో ఉన్నారు. కనుక మధ్య భారతంలో కొనసాగుతున్న హత్యాకాండను ఆపాలని ప్రారంభం నుండి హక్కుల సంఘాలు ప్రగతిశీల మేధావులు కోరుతూనే ఉన్నారు. మార్చి 24 హైదరాబాద్ లో జరిగిన మేధావుల సమావేశంలో ఆపరేషన్ కగార్ ను ఆపి శాంతి చర్చల ద్వారా మధ్య భారతంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వానికి, మావోయిస్టు పార్టీకి విజ్ఞప్తి చేసింది. ఈ ప్రయత్నాన్ని కొనసాగించడానికి జస్టిస్ బి. చంద్రకుమార్ చైర్మన్ గా శాంతి చర్చల కమిటీ ఏర్పడింది: దీని స్పందనగా ప్రభుత్వంతో శాంతి చర్చలకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మార్చి 22 న మావోయిస్టు పార్టీ ఒక ప్రకటన చేసింది. అప్పటినుండి మరో నాలుగు ప్రకటనలు ఒక ఇంటర్వ్యూలో శాంతి చర్చల విషయంలో తమ సంసిద్ధతను వ్యక్తం చేస్తూ ప్రకటించింది. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు శాంతి చర్చలకు అంగీకరించలేదు. కనుక ఇప్పటికైనా మావోయిస్టు పార్టీతో శాంతి చర్చ జరపాలని సిపిఐ ( ఎం.ఎల్ )న్యూడెమోక్రసీ కేంద్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో హైదరాబాద్ సిసిఎస్ అడిషనల్ ఎస్పి పూజలు



**భూపాలపల్లి జూన్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం హైదరాబాద్ సిసిఎస్ అడిషనల్ ఎస్పి గాదరి మనోహర్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



**మంచిర్యాల బ్యూరోటీ జూన్ 15, పల్లె వెలుగు** మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఈరోజు రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి వివేకు ను మంచిర్యాల హైటెక్ సిటీ లోని మంత్రి సగ ృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం కృషి.





**ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల అడుగులు.**
**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు.**
**విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత.**

**మంచిర్యాల బ్యూరో జూన్ 15, పల్లె వెలుగు** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని మందమర్రి మండలం సండ్రన్ పల్లి గ్రామంలోని కె. ఆర్. గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...... రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో సంవత్సరానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సొంత ఇంటి స్థలం కలిగి ఉండి అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఉచితంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో నాలుగు సంవత్సరాలలో 15 వేల ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అర్హులైన నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం కలిగి ఉండి ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధి పొందే లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు గజములలోపు ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో 5 లక్షల రూపాయల పరిమితి ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం 50 వేల ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించడంతో పాటు విద్యార్థుల కొరకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయరంగ అభివృద్ధిలో భాగంగా గతంతో పోలిస్తే 70 శాతం అధికంగా పంట ఉత్పత్తి జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక మాఫియాను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రత్యేక ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం వినియోగదారులకు అందించడం జరుగుతుందని, ఇసుక అక్రమ రవాణా నిరోధించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రజా సంక్షేమంలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు వీలు కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి, పథకాల అమలులో అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లను అర్హత గల నిరుపేద లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తలపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేటు పాఠశాలల నుండి 2 వేల 500 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, విద్యుత్, ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలలో చదివేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలు అభివృద్ధిలో భాగంగా 2 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి ఎస్ టి. పి. పి., సి. ఎస్. ఆర్. క్రింద 6.1 కోట్ల రూపాయలు, అమ్మ పాఠశాల కొరకు 10 కోట్ల రూపాయలతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేయడంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చెన్నూర్ లో బస్తీ దవాఖానా లతో పాటు ఆరోగ్య ఉప కేంద్రాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైజింగ్ తెలంగాణ 2047 కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వర్క్ ఫోర్స్ అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలతో పాటు అడ్వాన్స్ డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేసి అధునాతన వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అర్హత గల అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 419 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. రైతు భీమా పథకం క్రింద 6 మంది లబ్ధిదారుల కుటుంబాలకు చెక్కులు అందజేశారు. మండలంలోని సారంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో 11 ఏళ్లలో జనరంజకమైన పాలన.

**కేసముద్రం, జూన్ 15 పల్లె వెలుగు** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి నిర్వహించిన 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం కార్యక్రమాన్ని ఆదివారం కేసముద్రం మండల కేంద్రం లోని లక్ష్మి సాయి గార్డెన్ లో మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భముగా పహల్గాం, ఆపరేషన్ సింధూర్, అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన వారికోసం మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తుంపిళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అధికారం లోకి వచ్చిన గత 11 ఏళ్లలో అన్ని రంగాల్లో అగ్రగామిగా దూసుకుపోతోందని, కేవలం 11 ఏండ్లలో భారత ప్రధాని నరేంద్ర మోడీ విశేష కృషి వలన జిడిపిలో నాలుగో స్థానానికి ఎగ బాకడమే కాకుండా దేశంలోని 27 కోట్ల మంది పేద ప్రజలను పేదరికం నుంచి దూరం చేసి మధ్య తరగతి ప్రజలుగా మార్చారని, నరేంద్ర మోడీ చేపడుతున్న దేశాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేసిన కరోనా వైరస్ వ్యాక్సిన్ అందించి ప్రపంచాన్ని కాపాడిన గొప్ప నాయకుడన్నారు. మిషన్ స్వఛ్ భారత్ ద్వార మరగు దొడ్ల నిర్మాణం చేపట్టి భారత మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని, పరిసరాల పరిశుభ్రతతో భారత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని గుర్తు చేసారు. మహిళా కు బేటీ బచావో బేటీ పఢావో, ప్రధాన మంత్రి ఉజ్వల ప్రణాళిక ద్వార ఉచిత గ్యాస్ పంపిణి, పిఎం ముద్రా యోజన ద్వార చిరు వ్యాపారులను ప్రోత్సహించారన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన (పిఎం -కిసాన్ యోజన) ద్వారా చిన్న, సన్నకారు రైతులకు సంవత్సరానికి రూ.6 వేల వరకు కనీస ఆదాయ మద్దతును అందిస్తూ ఆదాయ సహాయాన్ని అందిస్తున్న ఘనత ప్రధానిదేనన్నారు. కేంద్ర ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు ప్రయోజనం చేకూరే విదముగా భారతదేశంలోని వ్యవసాయ సమాజంలో దాదాపు 85 శాతం ఉన్న రైతుల సమూహానికి మద్దతు ధర ద్వారా రక్షణ కల్పిస్తున్న ఘనత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి దక్కుతుందని, 2025లో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తొలి నిర?యం కష్టజీవులైన రైతులకు అంకితమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించటం అయన రైతులు పక్షపాతి అని గుర్తు చేసారు. ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్షా ఏవం ఉత్థాన్ మహాభియాన్ యోజన లేదా పీఎం కుసుమ్ యోజన ద్వారా రైతులు వ్యవసాయం కోసం సోలార్ వ్యవసాయ పంపులను ప్రతీ రైతుకు కేంద్రం 60 శాతం తగ్గింపు ఇస్తుందని వివరించారు. పెహల్గాం తీవ్రవాద దాడిలో పాల్గొన్న ముష్కర మూకలకు, తీవ్రవాద అనుకూల పాకిస్తాన్ కు సరైన బుద్ధి చెప్పి ప్రపంచానికి భారతదేశ యుద్ధ శక్తిని తెలియజేశారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చి వికసిత్ భారత్ లక్ష్యంగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టే ప్రయత్నంలో ముందుకు సాగుతున్నారన్నారు. కుల మతాలకతీతంగా తీసుకు వచ్చిన ఎన్నో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను



ఇంటింటికి తీసుకుపోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధి పథకాలు, సాధించిన ఆరి?క ప్రగతి ఫలాలను, ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజలకు వివరించి చెప్పాలన్నారు. గ్రామగ్రామాన పర్యావరణ పరిరక్షణకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంఖ్య ప్రకారం ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలన్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 15 వరకు దాదాపు 40 రోజుల పాటు మొక్కలు నాటే కార్యక్రమం చేయాలన్నారు. ఈ నెల 23 న శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర?యించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి, బోనగిరి ఉపేందర్, సీనియర్ నాయకులు మంగిశెట్టి నాగయ్య, ఎలబోయిన కరా?కర్, బండి వెంకన్న, బండి శ్రీనివాస్, చేలగోల వెంకటేష్, పూర్ణకంటి భాస్కర్, బేతి వెంకన్న, జాతోత్ రమేష్, జాతోత్ సురేష్, సింగంశెట్టి మధుకర్, బానోత్ సంపత్, చంద్రకళ, భూక్య వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి.



## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్.

**కేసముద్రం, జూన్ 15( పల్లె వెలుగు** మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హైదరాబాద్ లో శాంతి చరిత్ర కమిటీ పిలుపులో భాగంగా జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం మండల కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ లో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు బట్టు నాగేశ్వరరావు అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సంయుక్త కార్యదర్శి కొట్టం అంజయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రశ్నించే గొంతుకలను అణిచివేసే కుట్రలో భాగంగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మధ్య భారతంలో మావోయిస్టుల అణచివేత పేరున వందల మంది మావోయిస్టులను, ఆదివాసులను చంపుతూ రాజ్యాంగం ప్రకారం నడవాల్సిన బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక శక్తిగా పనిచేస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యం పట్ల మోడీకి గౌరవం లేదని, బడా కార్పోరేట్ శక్తులైన అంబానీ, ఆదానీ లకు అనుకూలంగా పరిపాలన సాగిస్తుందన్నారు. మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించినా మోడీ ప్రభుత్వం హత్యాకాండ ఆగలేదన్నారు. ఆదివాసీలు, మావోయిస్టులు ఈ దేశ పౌరులు కాదా అని ప్రశ్నించారు? గతంలో దేశంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన ఉద్యమ సంస్థలతో చర్చలు జరిపిన సందరాలు ఉన్నాయని, ఇప్పుడు మాత్రం మోడీ ప్రభుత్వం చర్చలకు తావు లేకుండా నిరంకుశ విధానాలను అమలు చేస్తున్నదన్నారు. మావోయిస్టుల, ఆదివాసుల హననాన్ని ఆపివేసి వారితో చర్చలు జరపాలని, వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలని, ఆపరేషన్ కగార్ ను ఆపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పిన్నోజు చంద్రమౌళి, బబ్బులు వెంకన్న, బట్టు వెంకన్న, నూకల లింగస్వామి, బెజ్జంకి బ్రహ్మాచారి, పానుగంటి సుధాకర్ పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



**భూపాలపల్లి జూన్ 15 పల్లె వెలుగు ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మండల పరిధిలోని కర్కపల్లి జాతీయ రహదారి వద్ద ఆదివారం ఉదయం డీసీఎం వ్యాన్‌లో తరలిస్తున్న పశువులను పట్టుకున్నామని ఎస్సై రేఖ అశోక్ తెలిపారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామం నుంచి 29 పశువులను వ్యాన్‌లో కుక్కి%ూ% హన్మకొండకు తరలిస్తుండగా పట్టుకున్నామన్నామని ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న సిద్ధిపేట జిల్లాకు చెందిన డ్రైవర్ బుజ్నూరు కుమార్, వరంగల్ కు చెందిన యజమాని మహమ్మద్ ముజ్జుమిల్లాపై కేసు నమోదు చేశామని ఎస్సై వెల్లడించారు. కాగా, పట్టుకున్న పశువులను భూపాలపల్లి మండలం రాంపూర్ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు బట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలో సుగుణక్క.



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరోబీ జూన్ 15, పల్లె వెలుగు** ఉట్నూర్ మండలం, కొత్తగూడ గ్రామపంచాయతి,మారుగూడ (కొలం గూడ ) రైతులతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు కేకు కట్ చేసి... రైతు కూలీలతో కలిసి పుట్టినరోజు సంబరాలు చేసుకున్నారు.. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ.... ప్రజాపాలనలో రైతులకు పెద్దపీట వేస్తూ,రైతు రుణమాఫీ, రైతుబంధు, పంటలకు గిట్టుబాటు, వరి ధాన్యాలకు బోనస్ కల్పిస్తూ రైతును రాజుగా మార్చి రాష్ట్రాన్ని సుభిక్షంగా పాడిపంటలతో వర్ధిల్లేటట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రైతుబంధువుగా ముందుకు సాగుతున్నారు అని సుగుణక్క పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ జాదవ్ సునీల్, తొడసాం కాసు భగవంత్ రావ్, ఉపసర్పంచ్ సిడం గంగారామ్,విశాల్, గోవింద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

### ఘనస్వాగతం పలికిన మండల పార్టీ నాయకులు



**ములుగు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు ) జూన్ 15:** తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య ఈ రోజు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది సూర్యకి మండల పార్టీ నాయకులు శాలువాతో సన్మానం చేసి ఘనస్వాగతం పలికారు తుపాకులగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిసే పురుషోత్తం-దేవక్క కూతురు గ్రేస్మిత ప్రధానంకు హాజరయ్యి నూతన వధువును ఆశీర్వదించడం జరిగింది అలాగే ముప్పనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల సుమన్-శ్రీలత గారి కూతురు హార్శిత సారీ ఫంక్షన్ కు హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించిన సూర్య గారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న గారు మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జాడి రాంబాబు గారు జిల్లా పార్టీ యూత్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ నియమకం

**ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీని నియమించి నియామక పత్రాలు అందజేసిన**
**ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని ...**
**మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మరియు జిల్లా**
**అధ్యక్షురాలు రేగ కళ్యాణి సూచనల మేరకు...**
**ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా పిట్టల రాధిక నియామకం...**
**ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా జక్కుల స్వర? నియామకం...**

**ములుగు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) జూన్ 15:** ఆదివారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ నియామకం కోసం సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని విచ్చేసి ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీని నియమిస్తూ, నియామక పత్రాలను అందజేశారు.

**ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ...** అధ్యక్షురాలు: పిట్టల రాధిక ఉపాధ్యక్షురాలు: ఎస్.డి. ఆసియా ప్రధాన కార్యదర్శి: జక్కుల స్వర? కోశాధికారి: గుగులోతు జ్యోతి అధికార ప్రతినిధి: కొయ్యడ లక్ష్మీ కార్యదర్శి: అల్లూరి సంధ్య సహాయ కార్యదర్శి: గుగ్గిళ్ళ సుమలత

**మండల కార్యవర్గ సభ్యులు...** 1. గుగ్గిళ్ళ జయ 2. కనకల నవ్య 3. ఎండి. మున్నీ 4. ఎండి. సలీమ 5. బొడ్డంపూడి మోహిని 6. కవిత 7. గోవిందు సుష్మ 8. మాదారపు రమాదేవి 9. చందం శ్రీమతి 10. గోపు లత 11. చింత శిరీష 12. బారపాక స్రవంతి 13. సభావత్ రమ 14. మూడ్ కవిత 15. సభావత్ సుమశ్రీ 16. చింత కేతమ్మ 17. బాధావత్ శశిరేఖ 18. ఉప్పల విజయ 19. జక్కుల ఉమ ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ 19 మందికి నియామక పత్రాలు అందజేశారు.



